విస్తరిస్తున్న ఆక్వా సాగు

- పెరుగుతున్న చెరువుల విస్తీర్ణం
- గ్రామాల్లో కలుషితమవుతున్న భూగర్భ జలాలు


కె.గంగవరంలోని చేపల చెరువులు

కె.గంగవరం: పచ్చని పంట పొలాలకు పెట్టింది పేరు రామచంద్రపురం నియోజకవర్గం. రాను రాను ఆక్వా సాగు పెరగడంతో పచ్చని పంట పొలాలు కాస్తా చేపల చెరువులుగా మారు న్నాయి. నియోజకవర్గంలో ఈ ఆక్వా సాగు మరింత పెరిగింది. గతంలో చెరువుల అనుమతి తీసుకునేందుకు ప్రభుత్వ నిబంధనలు ఎక్కు వగా ఉండడంతో అంతంత మాత్రంగా చెరువుల అనుమతి జరిగేది. అయినా నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ రామచంద్రపురం నియోజ కవర్గంలోని కాజులూరు, రామచంద్రపురం రూరల్, కె.గంగవరం మండలాల్లో చేపల చెరువులు మరింత పెరిగాయి. కె.గంగవరం మం డలంలో సుమారుగా 1000 ఎకరాలు, కాజు లూరు మండలంలో 6 వేల ఎకరాలు, రామచం ద్రపురం రూరల్‌లో 3 వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుంది. ఏటా ఈ సంఖ్య పెరిగే అవకా శాలు ఉన్నాయని ఆక్వా రైతులు చెబుతున్నారు. వరి సాగు చేస్తే నష్టాల బాట పట్టాల్సి వస్తుందని ఈ నేపథ్యంలో ఆక్వా సాగు మాత్రమే ఆర్థికంగా కొంత ఉపశమనం చెందవచ్చని రైతులు ఆలోచి స్తున్నారు.

తాగు, సాగు నీరు కలుషితం

ఆక్వా సాగు రైతులకు లాభాలు ఆర్జిస్తున్నా కొన్ని ప్రాంత్రాల్లోని చెరువులు అటు ప్రజలను, ఇటు వరి సాగు చేసే రైతులను వేదనకు గురి చేస్తున్నాయి. మండల కేంద్రమైన కె.గంగవరంలో ఉన్న చేపల చెరువుల వల్ల తాగునీరు కలుషితం అవుతుందని గతంలో గ్రామస్తులతో పాటు తామరపల్లి, సుందర పల్లి వాసులు ఆందోళనకు దిగారు. దీంతో పాటు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లోని చెరువుల వల్ల ఇబ్బందులపై రెవెన్యూ అధికారులు ఫిర్యాదులు కూడా చేశారు. రొయ్యలు బాగా ఎదగ డానికి ఉప్పునీటితో కూడా రసాయనాలను వాడడం వల్ల గ్రౌండ్ వాటర్ కలుషితమై అనారో గ్యాల పాలవుతున్నామని వారు ఆవేదన చెందుతు న్నారు. ఈ నీరు వాడడం వల్ల బిందెలు తుప్పు పట్టడం, అనారోగ్యాల పాలవడం వంటివి జరుగు తున్నాయని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. మరోవైపు కె.గంగవరం మండలంలోని దంగేరులో గల చేపల చెరువుల వల్ల సాగునీరు కలుషితమై పం టలు పండడం లేదని మత్స్యకార శాఖకు ఫిర్యాదులు కూడా వెళ్లాయి.

అడ్డగోలుగా తవ్వకాలు

నూతన ప్రభుత్వం ఏర్పడిన 20 రోజులు అవ్వ కుండానే ఆక్వా సాగు మరింత పెరిగింది. కె.గం గవరం మండలంలోని పేకేరు గ్రామంలో ఎటు వంటి అనుమతులు లేకుండా ఆక్వా సాగుకు పచ్చని పొలాలను చెరువులు తవ్వుతున్నారు. రాత్రి సమయంలో రిజర్వాయర్‌లో పూడికతీత పేరుతో ఆక్వా సాగు విస్తరించేందుకు తవ్వకాలు జరుపుతున్నారు. అనుమతులు లేకుండా జరుగు తున్న ఈ తవ్వకాలపై అటు రెవెన్యూ అధి కారులు కానీ, మత్స్యకార శాఖ సిబ్బంది కానీ పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

అనారోగ్యాల పాలవుతున్నాం

"కె.గంగవరంలోని వాటర్ ప్రాజెక్టు నుంచి పలు గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది. వాటర్ ప్రాజెక్టు వద్ద ఉన్న చేపలు, రొయ్యల చెరువుల వల్ల తాగునీరు కలుషితమైపోతుంది. ఈ నీరు తాగునీరు తాగడం వల్ల అనారోగ్యాల పాలవుతున్నాం. స్వచ్ఛమైన తాగునీరు రాక ఇబ్బందులు పడు తున్నాం."

– జుత్తక శ్యాం ప్రసాద్, కె.గంగవరం

రోజుకు గంటే తాగునీరు ఇస్తున్నారు

"గతంలో కె.గంగవరం వాటర్ ప్రాజెక్టు నుంచి గ్రామాలకు తాగునీరు పుష్కలంగా అందేది. కానీ రొయ్యల చెరువుల వల్ల భూగర్భ జలలు కలుషితం అవడంతో తాగునీరు కూడా రావడం లేదు. ప్రస్తుతం కుందూరు లంక నుంచి బోర్ ద్వారా గ్రామంలో రోజుకు గంట మాత్రమే తాగునీరు వస్తుంది."

– రెడ్డి జయరాజు, సుందరపల్లి

క్లుప్తంగా

నేడు 'డయల్ యువర్ డీఎం'


వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్.

రామచంద్రపురం రూరల్: నేటి ఉదయం 11 గం టల నుంచి 12 గం టల వరకు 'డయల్ యువర్ డిపో మేనే జర్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు రామచంద్రపురం ఆర్టీసీ డిపో మేనేజర్ కొడమంచిలి వెంకటేశ్వర్లు మంగళవారం విలేక రులకు తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులు, ప్రజలు తమ సలహాలు, సూచనలు తమ ఫోన్ నంబరు 99592 25536కు ఫోన్ చేసి తెలియ జేయాలని కోరారు. ప్రజల సలహాలు, సూచ నల మేరకు మరింత మెరుగైన సేవలు తమ డిపో నుంచి అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.

తొలకరి నాట్లు త్వరగా పూర్తి చేయాలి


కాజులూరులో రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో అశోక్

కాజులూరు: మండల గ్రామాల్లోని రైతులు త్వరితగతిని తొలకరి వరినాట్లు పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారి వి.అశోక్ అన్నారు. మంగళవారం మండలం లోని పలు గ్రామాల్లో వ్యవసాయాధికారి పర్య టించి రైతులకు పలు సూచనలు చేశారు ఆయన మాట్లాడుతూ గోదావరి తూర్పుడెల్టా కాలువకు ఇరిగేషన్ అధికారులు గత నెల రోజుల క్రితమే సాగునీరు విడుదల చేసార న్నారు. దానికి తోడు చెదురు మదురుగా వర్షాలు కురుస్తున్నందున ప్రస్తుతం వాతావ రణం అనుకూలంగా ఉందన్నారు. రైతులు చొరవ చూపి జూలై మొదటి వారం నాటికి పూర్తి స్థాయిలో వెదజల్లికలు లేదా వరినాట్లు పడేలా కృషి చేయాలన్నారు.

29న జాతీయ లోక్ అదాలత్

రామచంద్రపురం: జాతీయ, రాష్ట్ర న్యాయసేవా ధికార సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 29న మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షుడు, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు మంగ ళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న సివిల్, రాజీపడ దగ్గ క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ పిటిషన్లు పరిష్కరించబడతాయని తెలిపారు. ఈనెల 29న ఉదయం 10.30 గంటల నుంచి స్థానిక కోర్టుల ప్రాంగణంలో జరిగే నేషనల్ లోక్ అదా లత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని కేసులు పరిష్కరించుకోవాలని ఆయన సూచిం చారు. న్యాయవాదులు, పోలీస్ అధికారులు ఇతర సంస్థల అధికారులు సహకరించాలని పేర్కొన్నారు.

'గొల్లబాబు' చాంబర్ పదవికి అనర్హుడు

మండపేట: మండపేట చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ప్రకటించు కున్న కాళ్లకూరి గొల్లబాబు ఆ పదవికి అన ర్హుడని ఏపీసీసీ సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు వ్యతిరేకించారు. గొల్లబాబు టీడీపీ కార్యకర్త అని, ప్రజాస్వా మ్యబద్ధంగా ఈ ఎన్నిక జరగలేదని మంగళ వారం పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కామన పేర్కొన్నారు. వెంటనే ఈ ఎన్నికను రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలని చాంబర్‌లోని పెద్దలను డిమాండ్ చేశారు. టీడీపీకి చెంచాగిరి చేసే వారికి మానేసి ప్రజాస్వామ్యబద్ధంగా అందరి సమక్షంలోను ఈ ఎన్నిక జరపాలని కోరారు. గతంలో పని చేసిన చాంబర్ ప్రెసిడెంట్ రాజీనామా చేసిన మరుసటి రోజునే రెండో కంటికి తెలియకుండా గుట్టుగా అధ్యక్షుణ్ణి ఏకగ్రీవంగా ఎన్నేసుకోవా ల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఎవరో టీడీపీ నాయకుడి కనుసన్నల్లో ఈ ఎన్నిక జరగడాన్ని తాను అంగీకరిం చబోనన్నారు.

దోషులపై విచారణకు ఆదేశం

మండపేట: పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న శిలాఫలకాల ధ్వంసం ఘటనలపై పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులపై తగిన చర్యలు తీసుకో వాలని పోలీసు అధికారులను తాము ఆదేశిం చామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రకటిం చారు. కూటమి అధికారంలోకి వచ్చాక అరాచ కాలు ఎక్కువైపోయాయంటూ, దీనిపై ఎమ్మెల్యే బదులివ్వాలంటూ విపక్ష నాయకులు చేసిన డిమాండ్‌కు మంగళవారం నాటి మీడియా సమావేశంలో ఆయన స్పందించారు. శిలాఫల కాలు ధ్వంసం కావడం బాధాకరమన్నారు. వాటిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉంటుందన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసినా, లేక సానుభూతి కోసం చేసినా దోషులు ఎవరినీ వదిలి పెట్టేది లేదన్నారు. త్వరలోనే దోషులను పట్టుకుని ఈ తప్పుడు పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు.

3న శాంతి కల్యాణం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆల యంలో వచ్చే నెల 3వ తేదీన బహుళ ద్వాదశి పర్వదినాన స్వామివారి శాంతి కల్యాణం నిర్వ హణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ అసిస్టెం ట్ కమిషనర్ వి.సత్యనారాయణ మంగళ వారం తెలిపారు.

అతిసారపై కార్యాచరణ ప్రణాళిక


అంగర పీహెచ్‌సీలో మాట్లాడుతున్న డాక్టర్ రత్నకుమారి

కపిలేశ్వరపురం: అతిసార వ్యాధి తీవ్రత నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్టు అంగర పీహెచ్‌సీ వైద్యాధికారి పి.రత్న కుమారి తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళ వారం కార్యక్రమ నిర్వహణపై సన్నాహక సమా వేశం నిర్వహించారు. హెచ్ఈ బి.రామారావు, ఎం పీహెచ్ఈఓ జిత్తుక మల్లికార్జునుడు మాట్లాడుతూ వ్యాధి ప్రభావాలను వివరించారు. వైద్య ఆరోగ్య కార్యకర్తలందరూ అవగాహనతో ప్రజలను చైతన్య వంతులను చేయడమే లక్ష్యంగా కృషి చేయాల న్నారు. వైద్యాధికారి రత్నకుమారి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయం తో పారిశుధ్య పరిరక్షణ పట్ల శ్రద్ధ చూపాలన్నారు. సమావేశంలో పీహెచ్‌సీ పరిధిలోని వైద్య, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ నిర్బంధితుడికి సత్కారం


నల్లబ్బాయిని సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

మండపేట: దేశంలో ఎమర్జెన్సీ అమలై 50 ఏళ్లు పూర్త యిన సందర్భంగా, ఆ చీకటి చట్టానికి వ్యతిరేకండా పోరాడిన యోధులను మంగళవారం పట్టణంలో సన్మానించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వారిలో పట్టణానికి చెందిన జనసంఘ్, బీజేపీ నాయ కుడు వల్లూరి విజయానంద పార్థసారథి(నల్లబ్బా యి)ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారా యణ శాలువా కప్పి సత్కరించారు. ఎమర్జెన్సీ సమయంలో నల్లబ్బాయి 11 నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి సాయిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత సతీమణి, తనయుడు వల్లూరి చిన్నారావు, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వల్లభనేని రవీంద్రబాబు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజానికి పాటు పడాలి


అంగరలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న సీఐ శ్రీధర్‌కుమార్

కపిలేశ్వరపురం: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని మండపేట రూరల్ సీఐ కొమ్ముల శ్రీధర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని అంగరలోని శ్రీసిద్ధార్థ కళాశాలలో మంగ ళవారం డ్రగ్స్ రహిత ఏపీ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంగర ఎస్సై ఎ.పరదేశి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు కళాశాల డైరె క్టర్ వాకా పరమేశ్వర అధ్యక్షత వహించారు. సీఐ శ్రీ ధర్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వ్యక్తి ఆరోగ్యమే కాకుండా సామాజిక ఆరోగ్యం పాడవు తుందన్నారు. నేర ప్రవృత్తికి పునాదిగా మారుతుం దని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయడం తోపాటు వాటి వినియోగంపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఆ బాధ్యత విద్యార్థులపై అధికంగా ఉంటుందన్నారు. డ్రగ్స్ వినియోగిస్తు న్నవారి, విక్రయిస్తున్న, తరలిస్తున్న వారి వివరా లను టోల్ ఫ్రీ నంబర్లు 08855–225433, 9440796537, 9440796507 కు తెలియజే యాలని కోరారు. సమాచారం ఇచ్చినవారి వివరా లను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ వి.దివ్యశేఖర్, కరస్పాండెంట్ వి.రా జా, ప్రిన్సిపాల్ పి.రమణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోకండి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ దొరరాజు

రామచంద్రపురం: విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలు కాకూడదని, బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోకూడదని రామచంద్రపురం సీఐ పి.దొరరాజు సూచించారు. పట్టణంలోని పలు కళా శాలల్లో విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ఫలితాల గురించి మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎస్.ఖాదర్ బాషా పర్యవేక్షణలో డీఎస్పీ బి.రామ కృష్ణ నేతృత్వంలో పోలీసులు విద్యార్థులకు గం జాయి, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ఫలితాల గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వ హిస్తున్నామని ప్రభుత్వ ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక మోడరన్ జూనియర్ కాలేజీ, వీఎస్ఎం కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల కలిగే చెడు ప్రభావం, వాటి వలన కలిగే అనారోగ్య సమస్యల గురించి ప్రత్యేక అవగా హన కార్యక్రమం నిర్వహించారు. సీఐ దొరరాజు మాట్లాడుతూ అవగాహన సదస్సుల వలన విద్యా ర్థులను మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చేయడం, వారి బంగారు భవిష్యత్తుకు పోలీసులు భరోసా కల్పించడం, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా అం ధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చేయడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఎస్సై కె.సురేష్‌కుమార్ పోలీస్ సిబ్బం ది పాల్గొన్నారు.

రహదారి పనుల నాణ్యత తనిఖీ


రాయవరంలో రహదారి నాణ్యతను తనిఖీ చేస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

రాయవరం: మండలంలోని లొల్ల–రాయవరం ఆర్ అండ్ బీ రహదారి పనుల నాణ్యతను రాజమహేం ద్రవరం క్వాలిటీ కంట్రోల్ డీఈఈ హరిప్రసాద్‌రెడ్డి, జేఈఈ అప్పారావు మంగళవారం తనిఖీ చేశారు. ఇటీవల లొల్ల గ్రామం నుంచి రాయవరం మండల పరిషత్ కార్యాలయం వరకూ రూ.60 లక్షల అత్యవ సర మరమ్మతు నిధులతో రహదారి నిర్మాణ పనులను రామచంద్రపురం డీఈఈ సూర్యనారా యణ పర్యవేక్షణలో చేపట్టారు. రహదారికి ఇరువై పులా ప్రైవేట్ స్థలాల్లో వేసిన బెర్మ్‌లను తొలగిం చాలని రామచంద్రపురం ఆర్ అండ్ బీ డీఈఈ సూర్యనారాయణ స్థానిక వ్యాపారులకు సూచిం చారు. రహదారిపై వర్షపు నీరు నిలిచి పోవడం వలన రహదారి దెబ్బతింటుందని, అందువలన వర్షపు నీరు డ్రైనేజీలోకి వెళ్లే విధంగా చర్యలు చేప ట్టాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులు సూచించారు.

శిలాఫలకాలు ధ్వంసం చేసే అలవాటు లేదు

- దోషులను పట్టుకునే ప్రయత్నం చేయండి
- కూటమి నాయకులకు వైఎస్సార్ సీపీ నేతల హితవు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మండపేట: తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నట్టుగా ప్రజల్లో సానుభూతి కోసం శిలా ఫలకాలు ధ్వంసం చేసే స్థాయికి తాము దిగజార లేదని స్థానిక 29వ వార్డు కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండపేట అర్బన్, రూరల్ కన్వీన ర్‌లు ముమ్మిడివరపు బాపిరాజు, పిల్లా వీరబాబు అన్నారు. స్థానిక విజయలక్ష్మీ నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. టీడీపీ కార్యాలయం నుంచి సోమవారం ఆ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా తిప్పి కొట్టారు. వైఎ స్సార్ సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను నాశనం చేసుకునే అవసరం తమకేం వచ్చిందని వారు టీడీపీ నాయకులను ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే శిలాఫలకాల ధ్వంసాలు, వైఎస్సార్ సీపీ నాయకులపై దౌర్జన్యాలు పెరిగిపోయాయి అన్న తమ మాటల్లో తప్పేముందన్నారు. ఎవరి హయాం లో రౌడీయిజం రాజ్యమేలుతోందో ప్రజలు గమ నిస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ఐదేళ్ల పాలనలో తాము ఎన్నడూ ఇలాంటి చిల్లర పనులు చేయ లేదన్నారు. గత ప్రభుత్వంలో పూలే విగ్రహం వద్ద ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేరుతో శిలాఫలకం ఉండేదని గుర్తు చేశారు. అక్కడ ఆధునీకరణ పనుల పేరుతో తాము ఆ శిలా ఫలకాన్ని తొలగించామన్నారు. విగ్రహం చుట్టూ స్టేజి నిర్మించి టైల్స్ వేశాక తొలగించిన శిలాఫల కాన్ని యథాస్థానంలో ఏర్పాటు చేశామన్నారు. అధి కారంలో ఉన్న నాయకులు తమకు చేతనైతే శిలా ఫలకాలు ధ్వంసం చేసిన వారిని పట్టుకోవాలే తప్ప, ఇలా తప్పుడు వ్యాఖ్యలు చేయరాదన్నారు. అందులో దోషులెవరో నిగ్గు తేల్చాలని, అందుకు తాము కూడా సహకరిస్తామని పేర్కొన్నారు. వరుస ఘటనలపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, నిష్ప క్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులను తగిన విధం గా శిక్షించాలని డిమాండ్ చేశారు. అందులో తమ పార్టీ వారున్నా ఉపేక్షించ వద్దన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, 30వ వార్డు కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు ముక్కా దాలయ్య, జొ న్నపల్లి సత్తిబాబు, సాధనాల శివ భగవాన్ తదిత రులు పాల్గొన్నారు.

చిన్నారి క్యాన్సర్ చికిత్సకు రూ.30 వేల సాయం


గొల్లపాలెంలో సంస్థ చైర్మన్ విఠల్‌రెడ్డికి సేకరించిన విరాళాన్ని అందజేస్తున్న కాళ్ళ రాజేష్

కాజులూరు: చెన్నైలో బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధప డుతూ చికిత్స పొందుతున్న ఆరేళ్ల చిన్నారి మేఘనాశ్రీ చికిత్స నిమిత్తం ఆర్యావటం శ్రీ యూత్ వ్యవస్థాపకుడు, తుని హెల్ప్ గ్రూప్ అధ్యక్షుడు కాళ్ళ రాజేష్ రూ.30 వేలు విరాళం సేకరించి స్థానిక హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థకు అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుకు చెందిన ఆరేళ్ల చిన్నారి మేఘనాశ్రీ గత కొన్నాళ్లుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుండగా స్థానిక హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో చెన్నైలో చికిత్సనం దిస్తున్నారు. విషయం తెలుసుకున్న కాళ్ళ రాజేష్ మాజీ మంత్రి దాడిశెట్టి రాజా సతీమణి లక్ష్మీచైతన్య నుంచి రూ.20 వేలు, తుని ఆర్‌కే టిఫిన్స్ సెంటర్ శివ వర్మ నుంచి రూ.ఐదు వేలు, మరికొందరి నుంచి ఐదువేలు విరాళం సేకరించి గొల్లపాలెంలో హెల్పిం గ్ హ్యాండ్స్ గ్రూప్ స్వచ్ఛంద సంస్థల చైర్మన్‌గా విఠల్ రెడ్డికి అందజేశారు. చిన్నారి మేఘనాశ్రీ చికిత్సకు అధి కమొత్తంలో డబ్బు అవసరమౌతుందని తమ సంస్థ ద్వారా మరికొంత విరాళాలు సేకరించి ఆమెకు అం దజేస్తామని స్థానిక హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహక కార్యదర్శి ఎ.శ్రావణి అన్నారు.

ఘనంగా అమ్మవారి తీర్థాలు


అవిడి గ్రామంలో కట్వలాంబిక అమ్మవారి గరగలను ఊరేగిస్తున్న భక్తులు

అయినవిల్లి: తొత్తరమూడి గ్రామ దేవతగా పూజ లందుకుంటున్న మురుగులమ్మవారికి మంగళ వారం తీర్థ మహోత్సవాలు జరిపారు. సోమవారం జాతర మహోత్సవాలు జరిపారు. భారీ ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కులు చెల్లించారు. అలాగే మాగంలో కొలువుదీ రిన మరిడమ్మ, మహాలక్ష్మమ్మ వార్లకు జాతర, తీర్థ మహోత్సవాలు జరిపారు. భారీ ఎత్తున తీర్థ మహోత్సవాలు జరిపారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా రాజ్యలక్ష్మి అమ్మవారి తీర్థం

అంబాజీపేట: తొండవరంలో వేంచేసిన రాజ్యలక్ష్మి అమ్మవారి తీర్థాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. గ్రామంలోని ఆడపడుచులు, భక్తులు అమ్మవా రికి ముడుపులు, మొక్కులు, చలివిడి పానకాలు సమ ర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తొలుత అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జాతరను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నెల 29 అమ్మవారి జలకం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వైభవంగా కట్వలాంబిక అమ్మవారి తీర్థం

కొత్తపేట: మండలంలోని అవిడి గ్రామ దేవత కట్వ లాంబిక అమ్మవారి తీర్థ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. దేవదాయ–ధర్మదాయ శాఖ పరి ధిలోని కట్వలాంబిక అమ్మవారి తీర్థ మహోత్స వాలు ఏటా జ్యేష్ఠ మాసం పౌర్ణమి తరువాత వచ్చే మంగళవారం నిర్వహించడం ఆనవాయితీ. ఆ మేరకు ఆదివారం రాత్రి చిన్న జాతర, సోమవారం రాత్రి పెద్ద జాతర జరపగా మంగళవారం తీర్థం నిర్వహించారు. అమ్మవారి గ్రామోత్సవం జరి పారు. వీధి వీధినా అమ్మవారికి (ఆసాదులు తీసు కువచ్చిన గరగలకు) భక్తులు స్వాగతం పలికి తోడ్కొని వెళ్లారు. పసుపు, కుంకుమలు, పానకాలు సమర్పించారు. తీర్థం సందర్భంగా దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఆలయ ఆసాదులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపి, మహా కుం భాభిషేకం సమర్పించి భక్తులను దర్శనానికి అను మతించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు, నైవేద్యాలు సమర్పించారు. దీంతో అవిడి గ్రామం భక్తులతో కిటకిటలాడింది.

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి


ఆలమూరులో డయేరియాపై వీడియో కాన్ఫరెన్స్ తిలకిస్తున్న మండల స్థాయి అధికారులు

అంబాజీపేట: డయేరియాపై ప్రతి ఒక్కరూ అప్రమ త్తంగా ఉండాలని ఎంపీడీఓ జీవీ సరోవర్ అన్నారు. అతిసార వ్యాధితో ఏ ఒక్కరూ బాధపడకుండా ముం దస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులతో డయేరియాపై సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీడీఓ సరోవర్ మాట్లాడుతూ డయేరియా ప్రభావం, ముందస్తు జాగ్ర త్తలు, చేపట్టాల్సిన చర్యలపై క్యాంపెయిన్ చేపట్టాలని ఆదేశించారు. నీటి పరిశుభ్రత, కాలుష్యం తదితర అం శాలపై ప్రత్యేక దృష్టి సారించి డయేరియాను అరికట్టేం దుకు అందరి సహకారంతో కృషి చేద్దామన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ బి.మమత, వైద్యాధికారులు కె.ఎన్.శ్రీ నివాస్, ఎ.ఇంద్రావతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పూర్తిగా నియంత్రించాలి

ఆలమూరు: వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యాప్తి చెందుతున్న డయేరి యాను పూర్తిగా నిర్మూలించాలని రాష్ట్ర వైద్యారో గ్యశాఖ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యారోగ్యశాఖాధికారులకు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలను ఆయన వివ రించారు. గ్రామీణ ప్రాంతాల్లో అనునిత్యం పర్యటించి సంపూర్ణ పారిశుధ్య చర్యలను పాటించాలని కోరారు. మండలంలోని ఆయా పీహెచ్‌సీల్లో సీజనల్ వ్యాధు లపై సమీక్ష నిర్వహించి దానికనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ డీవీఎస్ అని ల్‌కుమార్, ఎంపీడీఓ ఎ.మేరీ రోజ్, ఏడీఏ కె.నాగేశ్వ రరావు, వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సువర్చ లాదేవి తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లిలో..

అయినవిల్లి: డయేరియా వ్యాధి ప్రబలకుండా ముం దస్తు చర్యలు తీసుకోవాలని తొత్తరమూడి గ్రామస్తు లకు పంచాయతీ కార్యదర్శి గరిమెళ్ల రవి వివరిం చారు. సచివాలయ సిబ్బందితో గ్రామంలో డయేరి యాపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. తడి చెత్త లేకుండా చూడాలని పూల కుం డీల్లో నీరు నిలువ ఉండకుండా చూడాలని, మురుగు నీరు ఎప్పటికప్పుడు మళ్లించాలని ఇలా పలు అంశా లను వివరించారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

కొత్తపేట: ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత తాగునీరు అందించాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) పంచాయతీ అధికారులకు సూచించారు. వర్షా కాలం ప్రారంభమై వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాల ట్యాంకులను క్లీనింగ్, ట్యాం కుల పరిసరాలు పరిశుభ్రం చేసేందుకు కార్యాచ రణ ప్రణాళిక రూపొందించి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ పరి శీలనలో భాగంగా డీపీఓ రాంబాబు మంగళవారం స్థానిక అధికారులతో కలసి మండలంలోని వానప ల్లి, వాడపాలెం, కొత్తపేట, పలివెల గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలను, తాగునీరు సరఫరా తీరుతెన్నులను పరిశీలించారు. ట్యాంకుల నుంచి ప్రజలకు తాగునీరు సరఫరా చేసే పైపులు ఎలా ఉన్నాయి? ఎక్కడైనా లీకులతో తాగునీరు కలు షితం అవుతోందా? ట్యాంకులు క్లీనింగ్‌కు సంబం ధించి రికార్డు, బోర్డుపై డేట్ టు డేట్ మెయింటైన్ చేస్తున్నారా? క్లోరినేషన్ చేస్తున్నారా? వంటి అంశా లను ఆరా తీశారు. కార్యక్రమంలో వానపల్లి సర్పం చ్ పల్లి భీమారావు, ఈఓపీఆర్‌డీ సుబ్బారావు, పం చాయతీ సెక్రటరీలు వీవీ రామన్, సత్తిబాబు, రాజ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జంతువులకు హక్కులుంటాయని గ్రహించండి

ఆలమూరు: జంతువులకు సైతం హక్కులుంటాయనే అంశాన్ని విద్యార్థులందరూ గ్రహించాలని ఆల మూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ ఎల్.అనిత వ్యాఖ్యానించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక బొబ్బా జయశ్రీ బాలికో న్నత పాఠశాల, పెనికేరు, గుమ్మిలేరు పాఠశాలల్లో జం తువుల హక్కులపై మంగళవారం అవగాహన కార్య క్రమం జరిగింది. జంతువులని హింసిస్తే చట్ట ప్రకారం తీసుకునే చర్యలు, పెంపుడు జంతువుల పట్ల వ్యవహ రించాల్సిన తీరు, సకాలంలో వ్యాక్సినేషన్ తదితర అంశాలను ఏడీ అనిత వివరించారు.